# పాలమూరును సస్యశ్యామలం చేస్తాం..


ఉదండపూర్‌లో మాట్లాడుతున్న మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

- నాలుగేళ్లలోనే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పూర్తిచేస్తాం
- రూ. 27,500 కోట్లు ఖర్చుచేసి ఒక ఎకరాకు నీళ్లు ఇవ్వలే
- గత ప్రభుత్వం పాలమూరు ప్రాజెక్టును పట్టించుకోలే
- భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మంత్రి జూపల్లి కృష్ణారావు, జి.చిన్నారెడ్డి, ఎమ్మెల్యేలతో కలిసి ఉదండాపూర్ రిజర్వాయర్ సందర్శన

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** దశాబ్దాలుగా వెనుకబడిన వలసలకు పేరుగాంచిన ఉమ్మడి పాలమూరు జిల్లాలోని ప్రాజెక్టులన్నింటిని ఈ శాసనసభ కాలంలోనే పూర్తి చేసి రూ.12 లక్షల ఎకరాలకు సాగునీటిని అందిస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఒకరోజు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రాజెక్టు పరిశీలన, సమీక్షల నిమిత్తం రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఆర్థిక నీటిపారుదల శాఖ రాష్ట్ర ఉన్నతాధికారులు, జిల్లా ప్రజాప్రతినిధులతో కలిసి పాలమూరు, రంగారెడ్డి ప్రాజెక్టు పరిధిలోకి వచ్చే మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం పరిధిలోని ఉదండాపూర్ రిజర్వాయర్‌ను సందర్శించారు.



ముందుగా ఉదండాపూర్ రిజర్వాయర్ పనులను తనిఖీ చేసిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి మహబూ బ్‌నగర్ జిల్లాలోని అన్ని ప్రాజెక్టులను వేగవంతం చేయాలన్నదే ప్రభుత్వ ఏకైక లక్ష్యమని అన్నారు. దీన్ని దృష్టిలో ఉంచు కుని మంగళవారం ఉదండాపూర్ రిజర్వాయర్ కింద ఆర్అండ్ఆర్ రూ.45 కోట్లను విడుదల చేయడం జరగిందని మంత్రి తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిధిలో చేపట్టిన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు లిఫ్ట్ ఇరిగేషన్లతో పాటు కోయిల్‌సాగర్ అన్ని ప్రాజెక్టులను నూటికి నూరుశాతం పూర్తి చేస్తామని మంత్రి వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో పాలమూరు రంగారెడ్డిపై రూ.


బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,జూపల్లి కృష్ణారావు,ఎంపి మల్లురవి,ఎమ్మెల్యేలు

27,500కోట్లు ఖర్చుచేసి ఒక ఎకరాకు నసైతం నీళ్లు ఇవ్వలేదని అన్నారు. పైగా పాలమూరు రంగా రెడ్డికి నీటి వాటాను సైతం సాధించలేకపోయారని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి పూర్తయితే 12 లక్షల ఎకరాలకు సాగునీరు అందించవచ్చని, ఇదే చిత్తశుద్ధితో ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని, ఈ శాసనసభ కాలంలోనే పాలమూరు రంగారెడ్డిని పూర్తిచేసి 12 లక్షల ఎకరాలకు సాగునీరు ఇస్తా మని చెప్పారు. గత ప్రభుత్వం చేపట్టిన కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్, నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టులను సైతం నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని, ఇందుకుగాను ఒక సమయాన్ని నిర్దేశించుకుని ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఉదండాపూర్‌తో పాటు ఇతర రిజర్వాయర్లలో ముంపునకు గురైన వారికి న్యాయపరంగా పునరావాసం అందిస్తామని, వీటన్నింటిపై సమీక్షించేందుకు ఉమ్మడి పాలమూరు జిల్లా పర్యటన చేపట్టినట్లు మంత్రి వెల్లడించారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా. మల్లురవి మాట్లాడుతూ ఉదండాపూర్ రిజర్వాయర్ కింద ఆర్అండ్ఆర్‌కు రూ. 45 కోట్లు విడుదల చేయడం పట్ల మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ఆర్అండ్ఆర్‌లో భూసేకరణకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న మూడు కోట్ల 74 లక్షలు, అలాగే ఆర్అండ్ఆర్‌కు సంబంధించి పెండింగ్ లో ఉన్న 2.6 కోట్ల రూపా యలు, ఉదండాపూర్‌లోని నిర్మాణాలకు 13 కోట్ల రూపాయలు పెండింగ్ ఉన్నాయని వాటిని చెల్లించాలని, అలాగే అవార్డులకు – మిగతా3లో..



మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట



# పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తాం..

## ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తాం : మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి

**గద్వాల, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి భూములను సస్యశ్యామలం చేస్తామని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఎం.ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. బుధవారం గట్టు ఎత్తిపోతల పథకం ప్రాజెక్టును పరిశీలించడానికి రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తో కలిసి వచ్చిన మంత్రులకు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రి గట్టు ఎత్తిపోతల పథకం పనులకు సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణలో ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఓసారి ఎంపీగా వరుసగా ఎన్నికై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కూడా మంత్రిగా పనిచేసి జిల్లాపై పూర్తి అవగాహన ఉందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా ఉన్నప్పుడు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఇంచార్జిగా ఉండి అప్పుడు కూడా ఈ ప్రాజెక్టులను పర్యటించడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంలో ఉన్న


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి



ప్రభుత్వంలో అందరం కూడా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఇరిగేషన్ ప్రాజెక్టులను ఎంత వీలైతే అంత పనులను చేపట్టి పూర్తి చేయించాలని ఉద్దేశంతో ముందుకు పోతున్నామని తెలిపారు. ఈరోజు కూడా ప్రత్యేకంగా జిల్లా మంత్రి, ఎంపీ, మరి ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్, రాష్ట్ర ఫైనాన్స్, ఇరిగేషన్ శాఖల అధిపతులతో కలిసి క్షేత్రస్థాయిలో విషయాన్ని అవగాహన చేసుకుని పనులు వేగవంతం చేసి, కొత్త పనులు మంజూరు ఇవ్వడానికి బయలుదేరామని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి , కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ పెండింగులో ఉన్న పనులను – మిగతా3లో..

# కానాయపల్లి నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తాం..


శంకర సముద్ర ప్రాజెక్టును పరిశీలిస్తున్న మంత్రులు

- మేము ప్రారంభించాం.. మేమే పూర్తి చేస్తాం
- భీమా పెండింగ్ ప్రాజెక్టు పూర్తి చేస్తే లక్ష ఎకరాలకు నీళ్లు అందుతాయి
- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ఈ పర్యటన
- పూర్తి స్థాయిలో నివేదికలు అందాకా నిర్వాసితులకు నిధులు మంజూరు చేస్తాం
- నిర్వాసితుల మహిళలను అడ్డుకున్న పోలీసులు
- పర్యటనలో పాల్గొన్న మంత్రులు ఉత్తమ్,జూపల్లి, ఎంపీ,ఎమ్మెల్యేలు

**కొత్తకోట సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :** కానాయపల్లి నిర్వాసితుల సమస్యలు తొందరలోనే పరిష్కారిస్తామని, ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న భీమా,నెట్టెంపాడు, కోయిల్ సాగర్, కల్వకుర్తి తదితర పెండింగ్ రాజీవ్ భీమా ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పర్యటించామని తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కొత్తకోట మండలం కానాయపల్లి శంకర సముద్ర రిజర్వాయర్ ను టూరిజం అబ్కారి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,రాష్ట్ర ప్రణాళిక సంగం వైస్ చైర్మన్ జిల్లెల చిన్నారెడ్డి, ఎంపీ మల్లురవి, జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి,ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, మేఘారెడ్డి లతో కలిసి పరిశీలించారు. ముందుగా శంకర సముద్ర గేట్లను ,అలాగే నీటి సామర్థ్యాన్ని పరిశీలించారు. అనంతరం ప్రాజెక్టు దగ్గర ఏర్పాటు చేసిన రిజర్వాయర్ మ్యాపును అధికారులతో అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర అబ్కారీ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు రిజర్వాయర్ గురించి వివరిస్తూ శంకర సముద్రం రిజర్వాయర్ ద్వారా లక్షల ఎకరాలకు సాగు నీరు అందించవచ్చని, కాని చిన్న చిన్న సమస్యల వల్ల పూర్తి స్థాయిలో సాగు నీరు అందించలేక పోతున్నామని ఉత్తమ్ కుమార్ దృష్టికి తెచ్చారు. ఇంటెక్ వెల్‌లో బండను తొలగించి వెల్పు చేస్తే ఎక్కువ నీటిని లిఫ్ట్ చేయవచ్చని తెలిపారు. ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా.జి చెన్నారెడ్డి మాట్లాడుతూ శంకర సముద్రం రిజర్వాయర్‌లో కానాయపల్లి పునరావస కేంద్రం సమస్య ప్రధానంగా ఉందని, వారు గొప్ప మనసుతో భూమి ఇచ్చి రిజర్వాయర్ నిర్మాణానికి సహకరించారని తెలిపారు. 300 కుటుంబాలకు అన్ని వసతులతో పునరావసం కల్పించాల్సి ఉందని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ముంపు బాధితులకు వివరించారు. పునరావాస బాధితులకు 75 కోట్లు నిధులు మంజూరు చేస్తే నిర్వాసితుల సమస్యలు పరిస్కారం అవుతాయని మంత్రికి వివరించారు. 10 సంవత్సరాల నుండి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్క పని చేయలేదని నిర్వాసితులను పట్టించుకోకుండా గాలికి వదిలేశారని చెప్పారు. ప్రధానంగా ఉన్న డిమాండ్లు పరిష్కరిస్తే సమస్యలు పూర్తి అవుతాయని – మిగతా3లో..

# సిజేరియన్లు తగ్గించాలి..

- దవాఖానలో ప్రసవాల సంఖ్య పెంచాలి
- మందుల కొరత లేకుండా చూడాలి
- త్వరలోనే వైద్యుల నియామకం
- జడ్చర్ల ఏరియా దవాఖానాను తనిఖీ చేసిన వైద్య విధాన పరిషత్ కమిషనర్ డా.అజయ్‌కుమార్


దవాఖానలో తనిఖీ నిర్వహిస్తున్న కమిషనర్ అజయ్‌కుమార్

**జడ్చర్ల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** త్వరలోనే క్యాడర్ స్ట్రెంత్ ప్రకారం దవాఖానాలో వైద్యులు సిబ్బంది నియామకాలు చేపడతామని వైద్య విధాన పరిషత్ కమిషనర్ డా.అజయ్‌కుమార్ అన్నారు.రాష్ట్ర వైద్య రోగ్యశాఖ మంత్రి, ప్రభుత్వ కార్యదర్శి సూచనలతో అన్ని ఆసుపత్రుల్లో లోటుపాట్లపై తనిఖీలు నిర్వహిస్తున్నామని అందులో భాగంగా జడ్చర్ల ఏరియా దవాఖానను తనిఖీ చేసినట్లు ఆయన తెలిపారు. ఆసుపత్రుల తనిఖీలు అనంతరం వైద్యులు నియామకాలు సిబ్బంది స్ట్రెంత్ తదితర అంశాలపై పూర్తి నివేదిక తయారు చేసి ప్రభుత్వానికి అందిస్తామన్నారు. సీజనల్ వ్యాధులు పెరుగుతున్నందున రోగులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఏరియా ఆసుపత్రిలో మందుల కొరతపై అనేక ఫిర్యాదులు వచ్చాయని, అదేవిధంగా లిఫ్ట్ పని చేయక పోవడంపై సంబంధిత అధికారులను ఆదేశించినట్లు పేర్కొన్నారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా డెంగీ, మలేరియా, టైఫాయిడ్ జ్వరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. దవాఖానకు సంబంధించిన కోర్టు కేసులు అన్ని త్వరితగతిన పరిష్కరించుకోవాలన్నారు.

**సిజేరియన్‌లు తగ్గించాలి...**

జడ్చర్ల ఏరియా దవాఖానాలో ప్రసవాల సంఖ్య రెండు నెలలుగా పెరగకపోవడంపై కమిషనర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ దవాఖానాల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని సిజేరియన్లు తగ్గించాలని సూచించారు. పేషంట్ అటెండెంట్స్ సేద తీరేందుకు కుర్చీలు, రేకుల షెడ్ నిర్మాణం కోసం చర్యలు తీసుకోవాలని, డైట్ బిల్లులు చెల్లించాలని సూచన చేశారు. కమిషనర్ వెంట ఆర్ఎంఓ హరినాథ్,డాక్టర్లు అర్షద్ అలీ, సూర్య, రచిత, పల్లవి, సత్యనారాయణ, రవి ఉన్నారు.

# నిర్వాసితుల నిరసన..

- రూ.25క్షలు ఇస్తామని.. 16లక్షలే ఇచ్చారు.. అదీ కొంతమందికే..
- మాట ఇచ్చి మోసం చేశారంటూ నిర్వాసితుల ఆందోళన
- ఉదండాపూర్ రిజర్వాయర్ వద్ద మంత్రులకు నిరసన


మల్లురవిని అడ్డుకున్న నిర్వాసితులు

**జడ్చర్ల, సెప్టెంబర్21, ప్రభాతవార్త:** ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్వాసితులు నిరసనకు దిగారు. బుధవారం మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జి చిన్నారెడ్డి, ఎంపీ మల్లురవి, ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు ఉదండాపూర్ రిజర్వాయర్ సందర్శనకు వెళ్లగా నిర్వాసితులు నిరసన తెలిపారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రసంగం అనంతరం ఒక్కొక్కరుగా వినతిపత్రాలతో స్టేజీ దగ్గరకు చేరుకోవడంతో కొంత సేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. అనంతరం నిర్వాసితులు పెద్ద ఎత్తున సమావేశం వద్దకు చేరుకున్నారు. సమావేశం అనంతరం నిర్వాసితులు ఇద్దరుముగ్గురు మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేసేందుకు అనుమతి ఇవ్వడంతో వెళ్లి కలిసి వినపతి అందజేశారు. అనంతరం నిర్వాసితులు గుంపుగా స్టేజీ వద్దకు చేరుకొని ఇచ్చిన మాట ప్రకారం తమకు డబ్బులు చెల్లించలేదంటూ ఆందోళనకు దిగారు.ఎంపీ మల్లురవి నిర్వాసితులకు సర్దిచెప్పే ప్రయత్నం చేసినా ఫలితంలేకున్నది. వెంటనే మంత్రులు హెలీకాప్టర్ వద్దకు చేరుకొని గద్వాల పర్యటనకు బయలుదేరారు. అనంతరం ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి నిర్వాసితులతో మాట్లాడే ప్రయత్నం చేశారు. నిర్వాసితులకు ప్యాకేజీ రూ.25లక్షలు ఇప్పిస్తామని చెప్పి రాత్రే ఎందుకు రూ. 16లక్షలే చెల్లించారని అదీ కూడా కొంత మందికి చెల్లించడంపై ఎమ్మెల్యేను నిలదీశారు. ప్రస్తుతం ప్రాజెక్టు కట్ట పనులు కావాలనే ఉద్దేశంలో కట్ట పరిధిలోని తండాలకు మాత్రమే డబ్బులు విడుదల చేశారని ఆరోపించారు. తమకు ప్యాకేజీ డబ్బులు చెల్లించకుండా పనులు ప్రారంభించకూడదని, పనులు చేపడితే అడ్డుకుంటామని తేల్చి చెప్పారు.

### రూ.25లక్షల ప్యాకేజీ చెల్లించాలి..



రూ.16లక్షల ప్యాకేజీని రూ.25లక్షలకు పెంచి ఇప్పిస్తానని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి చెప్పారు. ఇప్పుడేమో అడిగినా పట్టించుకుంటలేడు. కాంట్రాక్టర్లకే సపోర్ట్ చేస్తున్నారు తప్పా..నిర్వాసితులను ఎవరూ పట్టించుకోవడం లేదు. పోలీసులు కూడా మాకు సహకరించడం లేదు. పూర్తి ప్యాకేజీ ఇవ్వకుంటే పనులను అడ్డుకుంటాం.

– ఆంజనేయులు, ఉదండాపూర్

### అప్పుడు ప్రజల పక్షం అని..ఇప్పుడు పట్టించుకుంటలేడు..



గత ప్రభుత్వానికి మా ప్రభుత్వానికి తేడా చూపిస్తామని ఎమ్మెల్యే గారు చెప్పారు. పరిహారం డబ్బులు, ప్యాకేజీ పెంచి ఇస్తామన్నారు. తాను ప్రభుత్వ పక్షం కాదు..ప్రజల పక్షం అన్నారు. ఈరోజేమో ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి గారు మమ్మల్ని పట్టించుకుంటలేడు. మాకు వన్‌టైం సెటిల్‌మెంట్ ఇవ్వాలి. రూ,25లక్షల ప్యాకేజీ ఇవ్వాలి. లేదంటూ మా ప్రాణాలు అడ్డుపెటడతాంకానీ ప్రాజెక్టు పనులు ప్రారంభంకానివ్వం.

– హనుమంతు ఉదండాపూర్

# ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేస్తాం...

- ప్రాజెక్టులను పూర్తి చేయాలనే ధృడ సంకల్పంతో ముందుకు సాగుతున్నాం...
- రూ.50వేల కోట్లు ఖర్చు చేసి ప్రాజెక్టులన్ని పూర్తి చేస్తాం...
- భూ నిర్వాసితులకు డబ్బులు పూర్తి స్థాయిలో అందజేస్తాం...
- సీఎం రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఉమ్మడి జిల్లా ప్రాజెక్టులను పూర్తి చేస్తాం
- నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు


పంపుహౌస్‌ల పరిశీలన చేస్తున్న మంత్రులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** వలసల జిల్లాగా పేరున్న పాలమూరు జిల్లాను సస్యశ్యామలం చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నాయకత్వంలో సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడానికి ధృడ సంకల్పంతో ముందుకు సాగుతున్నామని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి,ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావులు పేర్కొన్నారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సాగునీటి ప్రాజెక్టులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎక్సైజ్ మరియు పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జి.చిన్నారెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి జితేందర్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు మల్లురవి, నాగర్‌కర్నూల్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణారావు, నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి, జిల్లా ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్, ఎమ్మెల్యేలు కూచకుళ్ల రాజేష్‌రెడ్డి, డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, తూడి మెఘారెడ్డి, అనిరుధ్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, శ్రీహరి, విజయుడు, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఓబేదుల్లా కొత్వాల్, జిల్లా అదనపు కలెక్టర్లు, జిల్లా ప్రజా ప్రతినిధులు, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నీటిపారుదల శాఖ ప్రాజెక్ట్ ల్యాండ్ అక్విజిషన్‌కు సంబంధించి పూర్తి స్థాయి నివేధికను నేటి సాయంత్రంలోగా స్పెషల్ సెక్రటరీ ప్రశాంత్ జె.పాటిల్‌కు అందజేయాలని కలెక్టర్లకు నీటిపారుదలశాఖ మంత్రి ఆదేశించారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని పాలమూరు-రంగారెడ్డి, రాజీవ్‌గాంధీ, భీమా, మహాత్మాగాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల, జవహర్ నెట్టంపాడు, కోయిల్‌సాగర్, గట్టు సాగునీటి ప్రాజెక్టుల్లో పురోగతి పనులపై, పెండింగ్ పనులను నూటికి నూరు శాతం పూర్తి చేసి సాగునీరు అందిస్తామని మంత్రి తెలిపారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఆయకట్టుకు సాగునీరు అందించి ప్రతి జిల్లాను సస్యశ్యామలం చేసేలా కృషి చేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని పురోగతిలో ఉన్న, పెండింగ్‌లో – మిగతా4లో..

## కులతత్వం, మత విద్వేషాలకు వ్యతిరేకంగా పోరాడండి

**ఉట్కూర్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిరావు పూలే స్థాపించిన సత్యశోధక్ సేవా సమితి 152 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో శ్రామిక భవన్‌లో కుల నిర్మూలన జరగాలని మత విద్వేషాలు వ్యతిరేకిస్తూ అవగాహన సదస్సు నిర్వహించారు. బొడ్డపోల నరసింహ అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా మాస్‌లైన్ పార్టీ రాష్ట్ర నాయకులు ఎం. కృష్ణ డివిజన్ కార్యదర్శి సలీమ్ మాట్లాడుతూ 1873 సెప్టెంబర్ 24న పూణెలో సత్యశోధక్ సేవాసమితిని ఏర్పాటు కావించి 151 సంవత్సరాల క్రితం మహాత్మా జ్యోతిభాపూలే కులం మూలాలను బ్రాహ్మణీయ భావజాలానికి వ్యతిరేకంగా అనేక రచనలను గులాంగిరి లాంటి సామాజిక విషయాలను పరిశోధించి రచనలు కావించారు. స్త్రీ విద్యకై తన జీవిత సహచరి అయిన సావిత్రిబాయిలకు తానే విద్య నేర్పించి దళితులకు స్త్రీలకు విద్యను అందించారు. సామాజిక చైతన్య కార్యక్రమాలను నిర్వహించారు. సామాజిక మార్పుకోసం అనేక ఉద్యమాలు కుల వివక్షతకు వ్యతిరేకంగా, కులాన్ని రూపుమాపుటకై పూలె పెరియర్ రామస్వామి అంబేద్కర్ అంటరానితనానికి వ్యతిరేకంగా దళితులకు సమాన గౌరవం ఇవ్వాలని కుల నిర్మూలన జరగాలని పిలుపునిచ్చారు.



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న దృశ్యం

## పంట పొలాలను సందర్శించిన శాస్త్రవేత్తలు

**గద్వాల సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం పాలెం నుండి వచ్చిన శాస్త్రవేత్తలు మండల పరిధిలోని గోనుపాడు గ్రామంలో పంట పొలాలను సందర్శించారు. ఈ సందర్భంలో భాగంగా పత్తి, కంది పంటలను పరిశీలించారు. అధిక వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించి పంత దిగుబడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు సూచించారు. కంది పంటలో ఆకుముడత, పచ్చపురుగు సోకిందని దీని నివారణకు క్లోరోపైరిపాస్ ఎకరాకు 500 యంఎల్ మందు పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు డాక్టర్ నలిని, డాక్టర్‌శంకర్, డా.సాదయ్య, డా.ఈశ్వర్ రెడ్డి, డా.మల్లారెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి శక్రియా నాయక్, సహాయ వ్యవసాయ సంచాలకులు సంగీత లక్ష్మి, మండల వ్యవసాయాధికారి ప్రతాప్‌కుమార్, మండల విస్తీర్ణ అధికారి హిందూజా, రైతులు పాల్గొన్నారు.



పంటలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

## నిద్రమత్తులో అధికారుల పాలన

**ఇళ్ల మధ్యలో నిలిచిపోయిన వర్షపు నీరు**

**రోగాల బారిన పడుతున్న కాలనీవాసులు పరిష్కారం చూపాలని కాలనీవాసులు ఆవేదన**

**గద్వాల, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం అమరవాయి గ్రామంలో గత కొన్ని రోజుల నుండి కురుస్తున్న వర్షాల కారణంగా స్థానిక ఎస్సీ కమ్యూనిటీ హాల్, వాటర్ ట్యాంక్ మధ్యలో రోడ్డు పై వర్షపు నీరు నిలిచిపోవడం వల్ల కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మలేరియా, డెంగ్యూ, వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యపై గ్రామపంచాయితీ కార్యదర్శికి విన్నవించుకున్నా కానీ నేటికి పరిష్కారం చూపకపోవడం బాధాకరమన్నారు. ప్రస్తుతం నిలిచిపోయిన నీటిని తొలగించి మట్టితో మొరం వేయించాలని గ్రామస్తులు తెలిపారు. అదేవిధంగా మండల స్పెషల్ ఆఫీసర్ కానీ ఎంపిడిఓ కానీ అమరవాయి గ్రామాన్ని సందర్శించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని ప్రజలు కోరుతున్నారు.



ఎస్సీ కాలనీలో నిలిచిపోయిన వర్షపునీరు

## పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి

**ఇటిక్యాల సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** మండల పరిధిలోని వేముల గ్రామంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు జగదీశ్ రెడ్డి ఆధ్వర్యంలో పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి బిజెపి నాయకులు కార్యకర్తలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంగ్ పరివార్ కార్యకర్తగా పనిచేశారని ఆర్ఎస్ఎస్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ స్థాపించిన జనసంగ్ పార్టీలో ఉపాధ్యక్షులుగా బాధ్యతలు తీసుకోవడం జరిగిందని అలాగే సిద్ధాంతం కోసం ప్రతి పేద వర్గాల చిట్టచివరి వ్యక్తికి సంక్షేమ పథకాలు అందాలని సిద్ధాంతంతో పార్టీని ముందుకు తీసుకెళ్లారని గుర్తు చేశారు. క్రమంగా జనసంగ్ పార్టీ భారతీయ జనతా పార్టీగా మారిందని అలాగే పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా ప్రతి పోలింగ్ బూత్‌లో బుధవారం రోజు 100 బిజెపి పార్టీ సభ్యత్వాలు చేయాలని పార్టీ ఆదేశించగా 32వ బూత్‌లో సభ్యత్వం చేయించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలం కార్యదర్శి జనార్దన్ రెడ్డి, మహేశ్, శివ, పరుశరామ్, వెంకట్ నాగరాజు, లక్ష్మణ్, శ్రీను, శ్యామ్ తదితరులు ఉన్నారు.



పండిత్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ చిత్రపటానికి నివాళులర్పించిన బిజెపి నాయకులు

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి..

**భూత్పూర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణానికి సమీపంలో ఉన్న మునిరంగస్వామి ఆలయానికి ఎదురుగా జాతయ రహదారి-44పై కర్నూల్ వైపు రోడ్డులో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొనగా కోడేర్ మండలం మాసుపల్లి గ్రామానికి చెందిన లక్ష్మి(30) అనే మహిళ మృతిచెందినట్లు భూత్పూర్‌పోలీస్ ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు. సదరుమహిళ రోడ్డు దాటుతుండగా ప్రమాదం జరిగి ఉండవచ్చని తాము భావిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.

## నేడు పిఏసిఎస్‌లో సర్వసభ్య సమావేశం

**ఉప్పునుంతల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉప్పునుంతల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో సర్వసభ్య సమావేశం ఉదయం 11.30 గం.లకు నిర్వహిస్తున్నట్లు డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో ఛైర్మన్ సత్తుభూపాల్‌రావు, సిఇఓ కొత్త రవిందర్‌రావులు తెలిపారు. 01.04.2024 నుంచి 25.09.2024 వరకు సంఘ లావాదేవీలు, జమ, ఖర్చులు ఆమోదించుట గురించి 01.10.2024 నుంచి 31.03.2025 వరకు అర్థ సంవత్సరానికి సంఘ అంచనా బడ్జెట్ ఆమోదించుట గురించి, సంగ బైలలా సవరణ చేయుట గురించి అధ్యక్షుల వారి అనుమతితో ఇతర అంశాలపై చర్చించి ఆమోదించుట గురించి సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు డిసిసిబి డైరెక్టర్, సింగిల్‌విండో ఛైర్మన్ సత్తుభూపాల్‌రావు, సిఇఓ కొత్త రవిందర్‌రావులు తెలిపారు.

## వారసత్వ నియామకులకు వెంటనే ఉత్తర్వులు జారీ చేయాలని వినతి

**ఉప్పునుంతల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో వయస్సు పైబడిన విఆర్ఎ స్థానంలో వారసులకు నియమించాలని ఇచ్చిన ఉత్తర్వులను వెంటనే అమలు చేయాలని బుధవారం స్థానిక తహసిల్దార్ ప్రమీలకు వినతి పత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జిఓ నంబర్ 81,85 ప్రకారం 61 సంవత్సరాలు పైబడిన 3767 మంది వారసులకు త్వరితగతిన నియామక ఉత్తర్వులను ఇప్పించాలంటూ డిమాండ్ చేస్తూ పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక తహసిల్దార్ ప్రమీలకు వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం అందజేసిన వారిలో సతీష్, చాంద్‌పాషాతో పాటు పలువురు ఉన్నారు.



తహసీల్దార్ ప్రమీలకు వినతి పత్రం అందజేస్తున్న విఆర్ఎల వారసులు

# పోషకాల ఆహారంతోనే పిల్లల ఎదుగుదల

- బల్మూరు ప్రాజెక్టు ఐసిడిఎస్ సిడిపిఓ దమయంతి
- అంగన్‌వాడి సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- అంగన్‌వాడి కేంద్రాలలో నాణ్యమైన ప్రీ స్కూల్ విద్య



ఉప్పునుంతలలో జ్యోతి ప్రజ్వలన చేస్తున్న సిడిపిఓ, ఎంపిడిఓ, వైద్యాధికారిణి

**ఉప్పునుంతల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** పోషకాలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా పిల్లల ఎదుగుదల ఉంటుందని ఐసిడిఎస్ సిడిపిఓ బల్మూరు ప్రాజెక్టు దమయంతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో పోషణమాసం సందర్భంగా పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. పౌష్టికాహారంతో తయారు చేయబడిన వివిధ రకాల ఆహార పదార్థాలను తయారు చేసి స్టాళ్లపై ఏర్పాటు చేసి, పలువురికి సీమంతం, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. అంగన్‌వాడి కేంద్రాలలో ఇచ్చే బాలామృతం తినిపించాలని తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమానికి వైద్యాధికారిణి డా. స్వప్న హాజరై పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పిల్లలకు ఎప్పటికప్పుడు టీకాలు ఇప్పించాలన్నారు. గర్భిణి తల్లులకు పిల్లలకు పౌష్టికాహారం అందించడం వలన మంచి ఆరోగ్యం లభిస్తుందని సిడిపిఓ దమయంతి అన్నారు. గర్భవతులకు పౌష్టికాహారం అందించడం వలన తల్లికి, పుట్టిన బిడ్డకు ఆరోగ్యంగా ఉంటారని సూచించారు. అంగన్‌వాడి కేంద్రంలో ప్రభుత్వం గుడ్లు, పాలు, అన్నం, ఆకు కూరలతో మంచి బలవర్ధకమైన ఆహారం అందించడం జరుగుతుందని, మంచి అవకాశాన్ని ప్రతి ఒక్క తల్లి, పిల్లల సద్వినియోగం చేసుకోవాలని సిడిపిఓ దమయంతి కోరారు. స్థానికంగా లభించే కూరగాయలు, ఆకుకూరలు, పప్పు దినుసులు తింటే పోషక విలువలు పెరుగుతాయని తెలుపుతూ పండ్లు, కూరగాయలు, ఆకు కూరలతో ఐసిడిఎస్ నమూనాను తయారు చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ దమయంతి, ఎంపిడిఓ మోహన్‌లాల్, వైద్యాధికారిణి డా.స్వప్న, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ బిపాషా, హెల్త్‌సూపర్‌వైజర్ ప్రభావతి, అంగన్‌వాడి కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు నిర్మూలిద్దాం

**కోనేరు సంస్థ అసిస్టెంట్ కో ఆర్డినేటర్ ఎం. శ్రీనివాస్ యాదవ్**

**తెల్కపల్లి, సెప్టెంబరు25 ప్రభాతవార్త:** బాల్య వివాహాలు నిర్మూలిద్దామని కోనేరు సంస్థ అసిస్టెంట్ కో ఆర్డినేటర్ ఎం. శ్రీనివాస్ యాదవ్ అన్నారు. మండలపరిధిలోని చిన్నముద్దునూరు గ్రామంలో బాల్య వివాహాలు చేయరాదని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాలను నిరోధించడం, నా సామాజిక బాధ్యతగా గుర్తించి పని చేస్తానని అన్నారు. 18 సంవత్సరాలు నిండని అమ్మాయికి, 21 సంవత్సరాలు నిండని అబ్బాయికి వివాహం చేయకూడదని అది చట్ట ప్రకారం నేరం దీనికి గాను రెండు సంవత్సరాల జైలుశిక్ష, లక్ష రూపాయల జరిమానాతో పాటు దీనిలో భాగమైన అమ్మాయి, అబ్బాయి, వారి తల్లిదండ్రులు, బంధువులు, పెళ్లి నిర్వాహకులు, మద్దతుదారులు అందరూ శిక్షింపబడతారని, బాల్య వివాహాల వల్ల వారి జీవన విధానంలో, మానసిక స్థితిలో పరిపక్వత లేక వారి భవిష్యత్తు జీవితంలో ఎన్ని రకాల నష్టాలు జరుగుతాయో వాటి గురించి తెలియజేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు నాకు తెలిసినా, నేను చూసినా వెంటనే సంబంధిత అధికారులకు అనగా చైల్డ్‌లైన్ 1098కి, పోలీస్ శాఖ 100కు, కోనేరు సంస్థవారికి, గ్రామకార్యదర్శికి, తహసిల్దార్‌కు చైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు అధికారికి, సిడిపిఓ, బిబిఎ హెల్ప్ లైన్ నంబర్ 18001027222 వారికి, అంగన్‌వాడి వర్కర్లకు, పాఠశాల టీచర్లకు, ప్రజా ప్రతినిధులకు తక్షణమే సమాచారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



గ్రామస్తులతో మాట్లాడుతున్న కోనేరు సంస్థ అసిస్టెంట్ కో ఆర్డినేటర్ ఎం. శ్రీనివాస్ యాదవ్

## ఘనంగా ప్రారంభమైన పిఆర్‌టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం

**వివిధ యాజమాన్య పాఠశాలల సమస్యలను పరిష్కరించాలి**

**సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి**

**పెండింగ్లో ఉన్న ఐదు డిఏలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలి**

**సూగూరు వరప్రసాదరావు పిఆర్‌టియుటిఎస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు**

**పెబ్బేరు సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** పిఆర్‌టియు తెలంగాణ సభ్యత్వ నమోదు కార్యక్రమం పెబ్బేరు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దయానంద్, దుర్గాప్రసాద్‌యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వనపర్తి జిల్లా అధ్యక్షులు సూగూరు వరప్రసాద్‌రావు, పాల్గొని ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ మండల పరిషత్, జిల్లా పరిషత్, మోడల్ స్కూల్, కేజీబీవీ, గురుకులపాఠశాలలో ఉన్నటువంటి వివిధ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి పరిష్కారించాలని, సిపిఎస్ విధానాన్ని వెంటనే రద్దుచేయాలని పెండింగ్లో ఉన్నటువంటి ఐదు డిఏలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. అదేవిధంగా పి ఆర్ టి యు తెలంగాణ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ఎల్లవేళలా పనిచేస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి బౌద్ధారెడ్డి, జిల్లా అధ్యక్షులు సూర చంద్రశేఖర్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్ గౌడ్, శివ శంకర్ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి ఈశ్వర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, రాష్ట్ర మాజీ అసోసియేషన్ అధ్యక్షులు వరప్రసాద్, పాన్‌గల్ మండల్ అధ్యక్షులు జయంత్ రెడ్డి, శ్రీరంగాపురం మండల అధ్యక్షులు చిన్న రాములు, ప్రధాన కార్యదర్శిని రాజుగారు, అసోసియేట్ అధ్యక్షులు బి రవికుమార్, కార్యదర్శి ప్రదీప్ కుమార్, పెబ్బేరు మండల ఉపాధ్యక్షులు కృష్ణయ్య గౌడ్, కార్యదర్శి దామోదర్‌బాబు, మహేష్, రాఘవేంద్ర సాగర్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులకు సభ్యతలిస్తున్న సంఘం నాయకులు

## కర్నాటకకు నీరును తరలిస్తే నడిగడ్డకు తీవ్ర నష్టం

**బిఆర్ఎస్ పార్టీ రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది.. బీఆర్ఎస్ జిల్లా నాయకుడు హన్మంతు నాయుడు**

**గద్వాల సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** గట్టు ఎత్తిపోతల పథకం ద్వారా కర్నాటకకు నీరును తరలిస్తే నడిగడ్డకు తీవ్ర నష్టం జరుగుతుందని, బిఆర్ఎస్ పార్టీ రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని బిఆర్ఎస్ జిల్లా నాయకుడు హన్మంతు నాయుడు అన్నారు. మన రాష్ట్రంలో పేరుకే ప్రజాపాలన ఉందని ఆచరణలో మాత్రం నిర్బంధాల తో కూడిన పరిపాలన చేస్తున్నారన్నారు. కర్నాటకకు మన నీళ్లను తరలిస్తే చూస్తు ఊరుకోమని హెచ్చరిక చేశారు. గట్టు ఎత్తిపోతల పథకం ద్వారా కర్ణాటక కూడా నీళ్ల ఇస్తే మొత్తం గట్టు మండలాన్ని ఖాళీ చేయవలసి వస్తుందన్నారు. అక్కడి రైతుల మొత్తం భూమి కోల్పోవలసి వస్తుందని, కాబట్టి అక్కడి రైతులతో కలిసి ప్రాజెక్టును అడ్డుకుంటామని అన్నారు. గతంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం గట్టు ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి ఉంటే, ఇప్పుడు 4 రిజర్వాయర్లు అవసరం లేదని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా చాలామంది రైతులకు రుణమాఫీ కాలేదని, వెంటనే రుణమాఫీ చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో శేఖర్ నాయుడు, కురువ పల్లయ్య, మాజీ సర్పంచు సామేలు, మోనేష్, తిరుమలేశ్, వెంకటేశ్, ముని, ఎస్.రాము, రాజు నాయుడు, బాసు గోపాల్, రాయపురం వీరేశ్, వెంకటేశ్, టి.రవి, తిప్పయ్య, నరసింహులు, హమోద్, మజ్జు, సురేశ్, కామేశ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు హన్మంతు నాయుడు, పల్లయ్య, మోనేష్ కార్యకర్తలు

## ఒత్తిడి లేని విద్య అవసరం స్మార్ట్‌మైండ్ వ్యవస్థాపకులు శ్రీనివాస్

**గద్వాల , సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** ఆధునిక కాలంలో పోటీ పెరగడం వల్ల విద్యార్థులపై ఒత్తిడి పెరిగిందని ఆ ఒత్తిడిని సమర్థవంతంగా ఎదుర్కొంటూ పరీక్షల్లో ఉన్నతమైన ర్యాంకులు సాధించాలని విద్యార్థులకు చదివే పద్ధతిలో నైపుణ్యాలు పెంచుకోవాలని స్మార్ట్ మైండ్ వ్యవస్థాపకుడు ప్రముఖ సైకాలజిస్టు శ్రీనివాస్ అన్నారు. బుధవారం శ్రీ సత్యసాయి ఒకేషనల్ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు మోటీవేషన్ క్లాసులు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు చదువు అనేది ఒక భారంగా కాకుండా, సంతోషదాయకమైన అనుభవంగా మిగిలిపోవాలని అందుకు అవసరమైన నైపుణ్యాలు పెంపొందించడం సమర్థవంతంగా చదవడం జ్ఞాపకశక్తి ఏకాగ్రత పెంచుకోవడం ముఖ్యమన్నారు. ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయడం, మొదలగు అంశాలపై విద్యార్థులకు సూచనలు చేశారు. నేడు పెరుగుతున్న టెక్నాలజీతో పాటు విద్యార్థుల నైపుణ్యాలను కూడా పెంచుకోవాలన్నారు. ఒత్తిడి లేని విద్యా విధానాన్ని కొనసాగించాలన్నారు. ప్రతి చిన్న విషయానికి విద్యార్థులు ఒత్తిడికి గురై తమ జీవితాలను అస్తవ్యస్తం చేసుకోరాదని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కళాశాలల నోడల్ ఆఫీసర్ హృదయరాజు, కళాశాల ప్రిన్సిపల్ మాకం వినీల, కళాశాల అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులకు సూచనలు చేస్తున్న స్మార్ట్ మైండ్ వ్యవస్థాపకులు శ్రీనివాస్

## అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

**వృద్ధుల గౌరవం, ప్రేమ శ్రేయస్సు పోస్టర్ విడుదల : అడిషనల్ కలెక్టర్**

**వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త :** అక్టోబర్ 1న అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం పురస్కరించుకుని సంచిత్ గంగ్వార్, అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ వృద్ధుల గౌరవం వారి ప్రదేమ శ్రేయస్సు గురించిన పోస్టర్ ని , వయోవృద్ధుల పోషణ సంక్షేమ నియమావళి 2011 సవరణ నియమావళి 2022 బుక్ లెట్స్ ని ఆవిష్కరించిన సంచిత్ గంగ్వార్, అడిషనల్ కలెక్టర్ అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం ప్రతిజ్ఞ చేయించారు. 25 సెప్టెంబర్ నుండి అక్టోబర్ 1 వరకు వారం రోజుల వరకు వివిధ కార్యక్రమాలు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని చెప్పడం జరిగింది. 26-09-2024న వృద్ధాశ్రమాలలోని వయోవృద్ధుల క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలు 27-09-2024 న వాకతాన్ ర్యాలీ, ర్యాలీలో యువత అధిక సంఖ్యలో పాల్గొనాలి అని చెప్పారు. 28-09-2024 న తల్లిదండ్రుల పోషణ, సంక్షేమ చట్టం 2007, ఆరోగ్య సంరక్షణ పై అవగాహన సదస్సు 29-09-2024 న సర్పంచ్, పంచాయతీ సెక్రటరీ లకు తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ చట్టం 2007 పై అవగాహన ఎల్డర్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 14567 పై అవగాహన సదస్సు 30-09-2027 న అంగన్‌వాడి కేంద్రాలలో పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ డే నిర్వహణ 01-10-2024 న జిల్లా స్థాయి అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవంతో ముగుస్తుందని జిల్లా అడిషనల్ కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిసిఈఓ, ఆర్‌డిఓ, పోలీస్ డిపార్ట్‌మెంట్ ,డిడబ్ల్యూఓ,సిడిపిఎస్, సూపర్వైజర్, సీనియర్ సిటిజన్ కమిటీ మెంబర్స్ పాల్గొన్నారు.



పోస్టర్ విడుదల చేసిన సంచిత్ గంగ్వార్ ,అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్

## నూతన ఎంఈఓకు సన్మానం



ఎంఈఓను సన్మానిస్తున్న దృశ్యం

**క్రిష్ణ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** మండల విద్యాధికారిగా బాధ్యతలు తీసుకున్న ముడుమాల్ జడ్పీహెచ్ఎస్ గెజిటెడ్ హెడ్ మాస్టర్ నిజాముద్దీన్‌ను బిజెపి మండల ప్రధాన కార్యదర్శులు నల్లె నర్సప్ప, దండు రాఘవేంద్ర ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువచ్చి విద్యాభివృద్ధికి కృషి చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఆలంపల్లి యంకప్పగౌడ్, శ్రీనివాసగౌడ్, ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయులు శేఖర్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాల తనిఖీలు..



వాహనాలను తనిఖీ చేస్తున్న భూత్పూర్ పోలీసులు

**భూత్పూర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :** భూత్పూర్ పట్టణ పరిధిలో భూత్పూర్ పోలీసులు బుధవారం ముమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. భూత్పూర్ - మహబూబ్‌నగర్ వెళ్లే పలు రకాల వాహనాలను ఆపి ఆర్‌సి, ఫిట్‌నెస్, పర్మిట్, లైసెన్స్‌లతో పాటు పెండింగ్ చలాన్ల డ్యూస్‌ను వసూళ్లు చేశారు.

## సాతర్లలో బిజెపి సభ్యత్వాల నమోదు..

**ఇటిక్యాల సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** దీన్ దయాళ్ జయంతి సందర్భంగా బుధవారం బిజెపి పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు మం డలం పార్టీ అధ్యక్షుడు అబ్దుల్లా ఆధ్వర్యంలో ఆయన జయంతిని జరుపుకున్నారు. అలాగే గ్రామంలోని 46.47 పోలింగ్ బూతులలోని యువతకు బిజెపి పార్టీ సభ్యత్వాలు అందజేశారు. ఈ సందర్భంగా పండిట్ దీన్ దయాళ్ చేసిన సేవలను కొని యాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు లింగ న్న, రాముడు, నాయకులు ఆంజనేయులు, జయన్న, బాలకృష్ణ నాయుడు, భాస్కర్, తిరుమలేష్, లోక్ నాథ్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడికి సన్మానం

**కృష్ణ, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** మక్తల్ నియోజకవర్గంలోని కృష్ణ మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా ఎన్నికైన సంతోష్‌కుమార్‌ను మండల విలేఖరుల సంఘం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కమిటి అధ్యక్షులు సంతోష్‌కుమార్, ఉపాధ్యక్షులు తిమ్మప్ప, సహాయ కార్యదర్శి, మహేంద్ర, కోశాధికారి జీవన్, కార్యవర్గ సభ్యులు వి.సురేష్‌గౌడ్, జి. వెంకటేష్, నాగేంద్ర, సురేష్, సజ్జన్ దత్తు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తాం



పాఠశాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

**మక్తల్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** మక్తల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని మక్తల్ ఎంపిడిఓ రమేష్ అన్నారు. మండలంలోని సోమేశ్వర బండ పాఠశాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సంఖ్యకనుగుణంగా ఉపాధ్యాయులను నియమించేందుకు ఉన్నతాధికారులకు నివేదిస్తామన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. హెచ్ఎం శ్రీకాంత్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నూతన తహసీల్దార్‌గా రాజునాయక్

**మూసాపేట, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** మండల నూతన తహసిల్దార్‌గా రాజునాయక్ బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పని చేసిన తహసిల్దార్ జడ్చర్లకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన తహసిల్దార్ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలు పరిష్కరించేందుకు కృషి చేస్తానని చెప్పారు. ఈ సందర్భంగా నూతన తహసిల్దార్ రాజును డిటి వినోద్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ మధుసూదన్‌గౌడ్, ఆర్ఐలు రవికుమార్, లింగం, ఎ. అరుణ్‌లు తహిల్దార్‌ను సన్మానించారు. అధికారులు, నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.



## ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేస్తాం




సమావేశంలో మాట్లాడుతున్న నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టులను నూటికి నూరు శాతం పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని నేరవేరుస్తుందన్నారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంద్వారా నార్లపూర్(కొల్లాపూర్), ఎదుల(గోపాల్‌పేట), వట్టెం(బిజినపల్లి), కార్వేనా (భూత్పుర్), ఉద్దండపూర్(జడ్చర్ల), లక్ష్మీదేవిపల్లి (షాద్‌నగర్) జలాశయాలను పూర్తి చేసి పాలమూరు, రంగారెడ్డి జిల్లాలకు సాగునీరు, తాగునీరు అందించే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఉమ్మడి పాలమూరు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. సమస్యలన్నింటిని పరిష్కరించి ప్రాజెక్టులను పూర్తి చేసి తీరుతాం. పాలమూరు జిల్లా వ్యక్తి ముఖ్యమంత్రి కావడం, ఆయన ఆధ్వర్యంలో ప్రస్తుతం పెండింగ్‌లో ఉన్న నీటిపారుదల ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో భీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి, పాలమూరు-రంగారెడ్డితో పాటు ఇతర ప్రాజెక్టులను పూర్తి చేస్తామని, అందుకు కావాల్సిన ప్రణాళికతో సీఎం రేవంత్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రతి ఎకరానికి సాగునీరు అందించే లక్ష్యంతో ముందుకు సాగుతామని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. భూ సేకరణతో పాటు నిర్వాసితులకు పూర్తి స్థాయి రక్షణ కల్పించి ప్రతి ఒక్కరికి న్యాయం చేసేలా మా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వంలో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటాం. రూ.50వేల కోట్ల ఖర్చుతో జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. నార్లాపూర్‌లోని హెడ్ రెగ్యులటర్‌ను సందర్శించిన మంత్రులు పాలమూరులోని నీటి పారుదల ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు. ప్రతి రెండు నెలలకొకసారి సమీక్ష సమావేశం నిర్వహించి ప్రాజెక్టులకు పూర్తి కావాల్సిన నిధులను విడుదల చేస్తాం. పాలమూరులోని వివిధ ప్రాజెక్టులను సందర్శించామని, భీమా ప్రాజెక్టులో భాగంగాగట్టు శంకరసముద్రం రిజర్వాయర్లను పరిశీలించామని, నార్లాపూర్‌లోని పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలోని అంజనగిరి రిజర్వాయర్‌ను పరిశీలించామని, సీఎం రేవంత్‌రెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి మల్లుభట్టి విక్రమార్కల సూచనలకు అనుగుణంగా పాలమూరులో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు అన్నింటిని పూర్తి చేయనున్నట్లు నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఎమ్మెల్యేలు ఆయా జిల్లాల పరిధిలో కొనసాగుతున్న ప్రాజెక్టుల పనులపై అంశాలపై మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించి అన్ని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తమ ప్రభుత్వ హయాంలో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసి సస్యశ్యామలం చేస్తామన్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో గల ప్రాజెక్టులన్ని చిత్తశుద్ధితో వచ్చే 3, 4 సంవత్సరాల్లో పనులన్నింటని పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టుల ఇంజనీర్లు, ఇరిగేషన్ శాఖ అధికారులు, జిల్లా అధికారులు, తదితరులు ఉన్నారు.

## కుటుంబ సభ్యుల చెంతకు వృద్ధురాలు శంకరమ్మ



**పాన్‌గల్ సెప్టెంబర్ 25ప్రభాతవార్త :** మండల పరిధిలోని చింతకుంట టివి గ్రామానికి చెందిన కర్రోళ్ల శంకరమ్మ వృద్ధురాలు ను బుధవారం ఎస్సై శ్రీనివాసులు కుటుంబ సభ్యుల చెంతకు చేర్చా రు. వృద్ధురాలు ఆస్తులు కుమారులు కోడళ్ళు లాక్కొని గెంటివేయడంతో ఉండడానికి కూడు లేక తినడానికి తిండి లేక ఇరుగు పొరుగున అడుక్కొని తింటూ యాదవ కమిటీ హాల్లో నివసిస్తుందని గ్రామస్తులు సోషల్ మీడియాలో వైరల్ చేశారు. దీంతో ఎస్సై శ్రీనివాసులు స్పందించి గ్రామానికి చేరుకొని కుమారుడు కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ ఇచ్చి వృద్ధురాలిని వారి చెంతకు చేర్చారు. కన్నతల్లి క్షేమంగా చూసుకోవాలని సూచించారు.

## 28న నిర్వహించబోయే మెగా లోక్ అదాలత్ విజయవంతం చేయండి

- రాజీ పడటం వలన డబ్బు , సమయం వృథా కాదు : జిల్లా న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** ఈ నెల 28న నిర్వహించబోయే మెగా లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జిల్లా న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు అన్నారు. బుధవారం కోర్టు ఆవరణలో నిర్వహించిన సమావేశానికి జిల్లా న్యాయమూర్తి డి.రాజేష్‌బాబు ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. రాష్ట్రంలో లోక్ అదాలత్‌లను విజయవంతం చేయండంలో జిల్లా ముఖ్య స్థానం వహించిందని, అందులో కల్వకుర్తి కోర్టు నుంచి ఎక్కువ కేసులు పరిష్కరించడంలో జడ్జీలు, న్యాయవాదులు, పోలీసుల పాత్రను న్యాయమూర్తి అభినందించారు. ఈ నెల 28న నిర్వహించే మెగా లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించేలా కృషి చేయాలన్నారు. 5వ లోక్ అదాలత్‌లో 15వేల కేసులు పరిష్కరించి రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచామని, 6వ లోక్ ఆదాలత్‌లో 18వేల కేసులు పరిష్కరించడానికి కృషి చేయాలని సూచించారు. అనంతరం కోర్టు ఆవరణలో మొక్కలు నాటి స్వచ్ఛ భారత్‌లో భాగంగా కోర్టు ఆవరణను శుభ్రపరిచారు. కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తి వెంట సీనియర్ సివిల్ జడ్జీ శ్రీదేవి, జూనియర్ సివిల్ జడ్జీ కావ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరమణ, న్యాయవాదులు తదితరులు ఉన్నారు.

## వేపూర్ చిన్నారెడ్డికి ఘన నివాళి



**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** పాలమూరు రెడ్డి సేవా సమితి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పూర్వ గౌరవాధ్యక్షులు స్వర్గీయ వేపూరు చిన్నారెడ్డి 94వ జయంతి సందర్భంగా రాజ బహదూర్‌రెడ్డి కన్వెన్షన్ ఆవరణలోని విగ్రహానికి పూల మాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు తూము ఇంద్రసేనారెడ్డి, గౌరవ సలహాదారు పోతుల రాఘవరెడ్డి, పత్రికా సంపాదకులు పట్లోళ్ల లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి వేపూరు రాజేం దర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శి నల్లమద్ది సురేందర్‌రెడ్డి, కోటేశ్వర్‌రెడ్డి, మహిళా విభాగం కార్యదర్శి స్వరూప, పొద్దుటూరి ఎల్లారెడ్డి, పి.మహేందర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఫార్మా పరిశ్రమలో ఫార్మసిస్టులదే ముఖ్య భూమిక

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 25 ప్రభాత వార్త :** ఫార్మా పరిశ్రమ అభివృద్ధిలో ఫార్మసీలు కీలక భూమిక పోషిస్తున్నారని పాలమూరు విశ్వ విద్యాలయ రిజిస్టర్ మధుసూదన్‌రెడ్డి తెలిపారు. పాలమూరు యూనివర్సిటీలో కాలేజీ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో ఐపిజిఎ సమన్వయంతో ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా ఆయన హాజరై మాట్లాడారు. డాక్టర్లకు ప్రజలకు అనుసంధానంగా ఉంటూ సమాజ సేవలో పాల్గొం టున్నారని, భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం ఫార్మా రంగంలో ముందుందని, ఫార్మసీ విద్యార్థు లకు ఉజ్వల భవిష్యత్ ఉందని అన్నారు. ముఖ్య వక్త కోటేశ్వర్‌రావు మాట్లాడుతూ ఫార్మసీ విద్యా ర్థులు ఫార్మా రంగంతో పాటు వివిధ సర్వీసెస్ పరీక్షలకు సిద్ధం కావాలని, అందుకు అవసరమ య్యే బుక్స్, మెటీరియల్‌ను అందిస్తానని, కష్టపడి చదివి ఉన్నత స్థానాలలో ఉండాలని అన్నారు. ఈ సందర్భంగానిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ డా.నూర్జహాన్, విభాగాధిపతి డా.ప్రభాకర్‌రెడ్డి, అధ్యాపకులు డా.చిన్నాదేవి, డా.రవికాంత్, సోమేష్, తరుణ్, డా.ఈశ్వర్, డా.శిలాస్, డా. సురేష్, స్వాతి, డా.శారద, డా.సుజాత, సరిత, సుస్మిత, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి

■వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వైద్య అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి ప్రతినిధి సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా మరో నెల రోజులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి. 30 సంవత్సరాల వయస్సు పూర్తి అయిన ప్రతి ఒక్కరికి డయాబెటిస్ వైద్య పరీక్షలు నిర్వహించేందుకు పకడ్బందీగా ప్రణాళికలు సిద్ధం చేయండి. రానున్న వారం పదిరోజుల మరిన్ని వర్షాలు పడే అవకాశం ఉందని అందువల్ల డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి వైద్య అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మరో నెల రోజులు పాటు జాగ్రత్తలు తీసుకోవాలని దోమలు ప్రబలకుండా ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే కార్యక్రమాలు పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు పాఠశాలలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లె సైతం డ్రైడే కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. డెంగ్యూ పాజిటివ్ వచ్చిన ప్రాంతంలో క్రమం తప్పకుండా ఫాగింగ్ చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అందరూ మల్టీపర్పస్ వర్కర్లకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి సంబంధించిన వ్యక్తిగత ఆరోగ్య కార్డులు సిద్ధం చేసి ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. అదేవిధంగా వనపర్తి జిల్లాలో 30 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి డయాబెటిస్ వైద్య పరీక్షలు నిర్వహించే విధంగా పకడ్బందీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ముందుగా అవసరమైన గ్లూకోమీటర్లు స్ట్రిప్ లు కొనుగోలు చేయడం అదేవిధంగా ఆశా వర్కర్లకు డయాబెటిస్ పరీక్షలు నిర్వహించడంపై శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. అక్టోబర్ రెండవ తేదీ నుండి జిల్లాలో మూడు గ్రామలలో పైలట్ ప్రాజెక్టుగా డయాబెటిస్ పరీక్షలు ప్రారంభించే విధంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రానున్న రెండు సంవత్సరాల్లో జిల్లాలోని 30 సంవత్సరాలు పై బడిన ప్రతి ఒక్కరి ఆరోగ్య వివరాలు అందుబాటులో ఉండేవిధంగా చూడాలన్నారు. ఇందుకోసం ఒక కంప్యూటర్ ప్రోగ్రామింగ్ రూపొందించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ జయచంద్ర మోహన్ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ సునందిని, డిప్యూటీ వైద్య ఆరోగ్య అధికారి డా. సాయినాథ్‌రెడ్డి, మెడికల్ ఆఫీసర్లు, ప్రోగ్రాం ఆఫీసర్‌లు పాల్గొన్నారు.

# ప్రకృతి సేవ పరమాత్ముని సేవ ఒక్కటే

స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా జడ్చర్ల వెంకటేశ్వరస్వామి ఆలయ కోనేరును శుభ్రపరచిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు



చెత్తను తొలగిస్తున్న ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు

**జడ్చర్ల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** జడ్చర్లలోని శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి సమీపంలోని కోనేరును జడ్చర్ల బిఆర్ఆర్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ బృందం శుభ్రం చేశారు. గతకొన్ని నెలలుగా చెత్తా చెదారం, ప్లాస్టిక్ పేపర్‌లు, కవర్‌లతో నిండి ఉండడంతో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో భాగంగా డా.బూర్గుల రామకృష్ణరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ 3 వాలంటీర్‌లు కేవలం 10 మంది ప్రోగ్రాం ఆఫీసర్ డా.బి. సదాశివయ్య, కమిషనర్ రాజయ్య, మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో కోనేరును శుభ్రపరచడానికి పూనుకున్నారు. సుమారు 2 ట్రాక్టర్‌ల చెత్తను, అదేవిధంగా 150 కిలోల ప్లాస్టిక్ వేస్ట్‌ను సేకరించి మున్సిపల్ సిబ్బందికి అప్పగించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డా. సదాశివయ్య మాట్లాడుతూ భక్తి పేరుతో ప్రజలు దేవాలయాల ప్రాంగణాల్లో ప్లాస్టిక్ వేస్ట్ ఎక్కువగా వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ రాజయ్య మాట్లాడుతూ పట్టణంలో ప్రతిరోజు మున్సిపాలిటీ సిబ్బంది చెత్త సేకరిస్తూ ఉన్నా కూడా ప్రజలు చెత్త బయట వేస్తున్నారన్నారు. మన ఇంటి పరాసరాల శుభ్రత మన చేతిలోనే ఉందని అప్పుడే మనం ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు. పట్టణంలో ఉన్న కోనేరును శుభ్రపరచుకోవడానికి ముందుకు కదిలిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్‌లను అభినందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ జ్యోతి కృష్ణారెడ్డి, మున్సిపల్ సిబ్బంది, అశోక్, కృష్ణయ్య, గుడి పూజారి సుదేంద్రశర్మ, స్థానికులు, 10 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లురాహుల్, నవనీత్, సాయి, శంకర్, శివసాయి, శివ, సమీర్, హరికృష్ణ, రవిందర్, సాయికుమార్‌లుపాల్గొన్నారు. ఇంతటి గొప్ప కార్యాన్ని చేసిన వాలంటీర్‌లను ప్రోగ్రాం ఆఫీసర్‌ను ప్రిన్సిపాల్ డా.జి.సుకన్య అభినందించారు.

# బిజెపి మెగా మెంబర్‌షిప్ డ్రైవ్

ముఖ్య అతిథిగా హాజరై బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్



మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** భారతీయ జనసంఘ్‌కు సిద్ధాంతాలు లేవన్న వారి నోర్లు మూయించడానికి ఏకాత్మతా మానవతా వాదం అనే సిద్ధాంతంతో మొదలైంది. భారతీయ జనతా పార్టీ అని బిజెపి రాష్ట్ర కోశాధికారి బండారి శాంతికుమార్ అన్నారు. పండిత్ దీనదయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలోని 28వ వవార్డు కురిహినిశెట్టి కాలనీలో ఏర్పాటు చేసిన మెగా మెంబర్షిప్ డ్రైవ్‌లో ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. విశిష్ట అతిథిగా బిసి కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మానవుడి శరీరం, మనస్సు, తెలివితేటలు ఆత్మయొక్క ఏకకాల సమగ్ర కార్యక్ర మాన్ని సూచించే సమగ్ర మానవతావాదం అనే రాజకీయ తత్వాన్ని దీనదయాళ్ ఉపాధ్యాయ రూపొం దించారు. అది బిజెపి సిద్ధాంతంగా ఉందని అన్నారు. వికేంద్రీకృత రాజకీయ వ్యవస్థ, స్వావలంబన కల ఆర్థిక వ్యవస్థలు గ్రామాభి వృద్ధికి ప్రధాన ఆధారం అని భావించాడన్నారు. భారతదేశం ఒక స్వతంత్ర, స్వావలంబన దేశంగా ఉండాలని భావించేవారు. వ్యక్తివాదం, ప్రజాస్వామ్యం, సామ్యవాదం, కమ్యూనిజం, పెట్టుబడిదారి విధానం వంటి పాశ్చాత్య భావనలపై భారతదేశం ఆధారప డకూడదని పేర్కొన్నాడు. స్వాతంత్ర్యానంతరం పాశ్చాత్యీకరణ నుండి బయట పడడానికి భారతదేశానికి ఇది అత్యవసరం అని దీన్‌దయాల్ అభిప్రాయపడ్డారు. భారతీయరాజకీయాలు మన ప్రాచీన సంస్కృతిసంప్రదాయాలలో పాతుకుపోలేదని ఆయన అభిప్రా యపడ్డారు. దీన్‌దయాల్ ఉపాధ్యాయ ప్రకారం, భారతీయ ఆలోచన యొక్క పెరుగుదలకు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం విషయానికి వస్తే, దానిని స్వీకరించాలని ఆయన కోరుకున్నారు. కానీ అది భారతీయ అవసరాలకు తగినట్లుగా ఉండాలని చెప్పేవాడు అని రాష్ట్ర కోశాధికారి బండారిశాంతికుమార్ అన్నారు. కార్యక్రమంలోజిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కొండయ్య, కుర్వ రాములు, తమిళనాడు త్రిస్సుర్, అధ్యక్షుడు సెంథిల్, బురుజు రాజేందర్‌రెడ్డి, వీరబ్రహ్మాచారి, అంజయ్య, చెన్నవీరయ్య, నారాయణ, ప్రవీణ్, సురేష్, సాయికుమార్ పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయం ఎదుట మున్సిపల్ కార్మికుల ధర్నా




కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ధర్నా చేస్తున్న మున్సిపల్ కార్మికులు, సిఐటియు నాయకులు

**వనపర్తి టౌన్ సెప్టెంబర్25 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ లలో పెండింగ్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు అనుబంధం) జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని ప్రసంగిస్తూ మున్సిపల్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని, ఆలోపు కనీస వేతనం 26,000 అమలు చేయాలని, కేటగిరి వారిగా వేతనాలు చెల్లించాలని, ప్రతి నెల 5వ తేదీలోగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. వనపర్తిలో ఈ ఎస్సై దవాఖానా వెంటనే ప్రారంభించాలని, 60 సంవత్సరాలు దాటిన వారి పిల్లల పేర్లు వెంటనే నమోదు చేసుకోవాలని, వాహనాలన్నిటికీ ఇన్సూరెన్స్ కట్టాలని డిమాండ్ చేశారు. పని ప్రదేశంలో ప్రమాదాలు జరిగితే మున్సిపాలిటీ అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరారు. మున్సిపల్ కార్మికులందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బలి నిక్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, నాన్ పర్మినెంట్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. దహన సంస్కారాలకు 30,000 ఇవ్వాలని ప్రమాదంలో మరణిస్తే 25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అన్ని మున్సిపాలిటిల్లో వాహనాలకు ఇన్సూరెన్స్ చెల్లించాలని కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, మద్దిలేటి, తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులుఎం చంద్రయ్య, పెబ్బేరు నాయకులు బక్కన్న, వనపర్తి సానిటరీ వర్కర్స్ పట్టణ సానిటరీ అధ్యక్షులు లాల్, కార్యదర్శి గోపాల్, వాటర్ వర్కర్స్ అధ్యక్షులు నరేష్‌గౌడ్, కార్యదర్శి శాంతయ్య, నాయకులు కే మన్యం, శ్రీనివాసులు, రవి, రాజేష్, వెంకటమ్మ, శాంతమ్మ, సురేందర్, మూర్తి ,రాములు ,సుజాత ,గోపాలమ్మ, చిట్టెమ్మ పాల్గొన్నారు.

# బస్సుల కోసం విద్యార్థులు, గ్రామస్తుల ధర్నా



ఆత్మకూర్ -మహబూబ్‌నగర్ ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహిస్తున్న విద్యార్థులు, గ్రామస్తులు

**ఆత్మకూర్ సెప్టెంబర్25 ప్రభాతవార్త:** ఆత్మకూరు మండలంలోని పిన్నంచర్ల గ్రామ స్టేజీ వద్ద గత కొన్ని రోజులుగా బస్సులు నిలపడం లేదంటూ ఆగ్రహించిన విద్యార్థులు గ్రామస్తులు బుధవారం రోజు ఆకస్మికంగా ఆత్మకూర్ మహబూబ్‌నగర్ ప్రధాన రహదారిపై ధర్నా నిర్వహించారు. ధర్నాను దేశించి బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మనోహర్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సుల పేరిట విద్యార్థులను ఆయా గ్రామాల ప్రజలను మోసం చేస్తుందని ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఉచిత బస్సులు నిర్వహిస్తున్నామంటూ ప్రకాల్బాలు పలుకుతూనే కనీసం పాఠశాలలకు వెళ్లే విద్యార్థులకు సైతం బస్సులు సకాలంలో నడపకుండా ఒక వేళ నడిపినప్పటికి ఆయా గ్రామాల స్టేజీల వద్ద బస్సులు నిలుపుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు. దాదాపు గంటసేపు ధర్నా నిర్వహించడంతో ఆత్మకూర్ సిఐ శివకుమార్ తక్షణమే ధర్నా వద్దకు చేరుకొని వనపర్తి ఆర్టీసీ ఉన్నతాధికారులతో చర్చించి గురువారం నుండి బస్సులు నిలుపుదల చేసే విధంగా చర్యలు తీసుకుంటామని స్పష్టమైన హామీ ఇవ్వడంతో ఆందోళనకారులు శాంతించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు అశోక్ ,గోపాల్, కరుణ కార్‌గౌడ్ ,అశోక్నంద తదితరులతో పాటుగా పలువురు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.



ధర్నా విరమించాలని నచ్చచెబుతున్న ఆత్మకూరు సిఐ శివకుమార్

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కరపత్రాలు విడుదల

**నారాయణపేట టౌన్, సెప్టెంబరు25 ప్రభాతవార్త:** హైదరాబాద్ లో జరిగే విద్యార్థి గర్జన సభను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని స్థానిక బాలుర హాస్టల్‌లో కరపత్రాలు విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ పవన్, జిల్లా నాయకులు నరేష్, భాను, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయ శాస్త్రవేత్తలు



**అయిజ సెప్టెంబర్ 25 ప్రభాతవార్త:** మండల కేంద్ర సమీపంలోని పంట పొలాలలో బుధవారం కేవీకే, పాలెం శాస్త్రవేత్తలు స్థానిక మండల వ్యవసాయ అధికారితో పర్యటించారు. ఇందులో భాగంగా వేరుశనగ, పత్తి, కంది పంటలను రైతుల ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సంవత్సరం అధిక వర్షాల కారణంగా పుత్తిలో రసం పీల్చే పురుగులను గమనించడం జరిగిందని వీటి నివారణకు ఇమిడా క్లోపుడ్ 60 మి.లీ.లేదా డైపెన్ యురాన్ 250 గ్రామ. ఒక ఎకరానికి 200 లీటర్లలలో నీటిలో కలిసి పిచికారి చేయాలి సూచించారు. అలాగే కందిలో ఆకుముడుత నివారణకు క్లోరిపైరిఫాస్ 500 మి.లీ.ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం.శంకర్, శాస్త్రవేత్త కీటకాలజీ డా.కె.సదయ్య, శాస్త్రవేత్త మొక్కల పెంపకండాక్టర్ జి.ఈశ్వర్ రెడ్డి, శాస్త్రవేత్త మొక్కల పెంపకం డా.నళిని, శాస్త్రవేత్త వ్యవసాయ శాస్త్రం మరియు మండల వ్యవసాయ అధికారి జనార్దన్, ఏఈఓలు యువరాజ్, శ్రీకాంత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భగీరథ పైప్‌లైన్ లీకేజీలు కాకుండా మరమ్మతులు చేయాలి : ఎంపిడిఓ



**లింగాల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త:** మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీ కాకుండా మరమ్మతులు చేసినట్లయితే గ్రామాల్లోని ప్రజలకు స్వచ్ఛమైన నీరు అందుతుందని ఎంపిడిఓ ఆంజనేయులు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రెండవ రోజు నిర్వహించిన మిషన్ భగీరథ గ్రామ మంచినీటి సహాయకుల శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీటి నాణ్యత పరీక్షలు క్లోరినేషన్, చేతి పంపుల వాడకం, మరమ్మతులు, పైప్‌లైన్ నిర్వహణ, మోటర్ ప్యానెల్ ఎప్పటికప్పుడు పరీక్షించి పైప్‌లైన్ లీకేజీ ఉన్నచోట వెంటనే మరమ్మతులు చేయాలన్నారు. గ్రామాల్లో వాటర్ ట్యాంక్‌ను ఎప్పటికప్పుడు శుభ్రపరిచి, క్లోరినేషన్ చేసిన తర్వాత నీటిని సరఫరా చేయాలని సూచించారు. మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు త్రాగునీరు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వచ్ఛమైన నీరు అందించేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈ బలరాంనాయక్, గ్రామాల మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

## రేషన్ పర్సన్ డీలర్ ఇంట్లోనే రేషన్ దుకాణం



**మిడ్జిల్, సెప్టెంబరు25 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలను దృష్టిలో ఉంచుకుని రేషన్ దుకాణం ద్వారా సరుకులను పంపిణీ చేస్తుంది. డీలర్ ప్రభుత్వ ఆదేశాలను తుంగలో తొక్కి తమ ఇష్టానుసారంగా వివరిస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నారు. ప్రతినెల ప్రభుత్వం నిర్ణయించిన తేదీలలో సమయాలలో నిత్యావసర సరుకులు పంపిణీ చేయకుండా తమ ఇష్టానుసారంగా వివరిస్తున్నారు. మిడ్జిల్ మండల పరిధిలోని వెలుగోముల గ్రామంలో రేషన్ డీలర్ తమ ఇష్టానుసారంగా వివరిస్తూ ప్రజలను ఇబ్బంది చేస్తున్నారని బుధవారం గ్రామానికి చెందిన ఎండి బాబా చిరపు బాల్‌రెడ్డి మట్ట బాలరాజు గౌడ్లు తహసిల్దార్ రాజుకు వినతి పత్రం అందజేశారు. గ్రామంలో రేషన్ డీలర్ పట్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రేషన్ డీలర్ ప్రజలకు అందుబాటులో ఉండాలని షాపును తన ఇంట్లో నిర్వహిస్తూ సరుకులను పక్కదోవ పటిస్తున్నారని వారు పేర్కొన్నారు. రేషన్ సరుకులకు వెళ్లే వారితో వేలిముద్ర వేయించుకుని సరుకులు తరువాత ఇస్తామని ప్రజలను మోసం చేస్తున్నాడని ఇదేంటని ప్రశ్నించిన వారితో దురుసుగా ప్రవర్తిస్తూ భయాందోళనకు గురి చేస్తున్నాడని గతంలో పలుమార్లు ప్రజలపై దాడి చేసిన సంఘటనలు కూడా ఎన్నో ఉన్నాయని వారు పేర్కొన్నారు. వెంటనే జిల్లా అధికారులు స్పందించి రేషన్ దుకాణాన్ని డీలర్ ఇంటి నుంచి మార్చాలని ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చూడాలని వారు పేర్కొన్నారు. వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ రాజు తెలిపారు.

## మండల నూతన ఎంఈఓగా పదవి బాధ్యత స్వీకరణ

**అడ్డాకుల, సెప్టెంబరు 25 ప్రభాతవార్త :** మండల కేంద్రానికి నోడల్ అధికారిగా పని చేస్తున్న వి.కురుమూర్తిని ఎంఈఓగా నియమించినట్లు మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కందూరు ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న ఆయనను బుధవారం అడ్డాకుల మండల ఎంఈఓగా పదవి బాధ్యతలు చేపట్టారు.